# సపోర్టు చేయండి.. సేవ చేస్తా

- తెలంగాణ ఉద్యమ కారులకు, ప్రజలకు అండగా ఉంటా..
- అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి
- కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



కార్యకర్తల సమావేశంలో బండారు లక్ష్మారెడ్డిని భారీ పూలమాలతో సన్మానిస్తున్న కార్యకర్తలు

రామంతాపూర్, అక్టోబర్ 3 : రెండు నెలలు సపోర్టు చేస్తే .. అయిదేళ్లు మీకు సేవ చేస్తానని ఉప్పల్ నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం పూనం భవన్‌లో జరిగిన రామంతాపూర్ డివిజన్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు ప్రధాన రహదారిలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేశారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతి తెలంగాణ ఉద్యమ కారునికి, నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అండగా ఉంటూ సేవ చేస్తానన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. అభ్యర్థి లక్ష్మారెడ్డి ఇప్పటికే పలు ప్రజా సేవా కార్యక్రమాలు చేస్తున్నారని , అందరు కలిసికట్టుగా పనిచేసి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న మాట్లాడుతూ.. 9 డివిజన్‌ల ప్రజలు బండారు లక్ష్మారెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని, భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజన్న, రాష్ట్ర మత్స్య శాఖ వైస్ చైర్మన్ మల్లయ్య, ముస్తాక్, కొప్పు నర్సింగ్‌రావు, రవీందర్, శ్రీకాంత్‌గౌడ్, రాజు యాదవ్, తిప్పని సంపత్‌కుమార్, సూరంశంకర్, సంతోష్, చాంద్ పాషా, ఆపిల్‌శీను, జహీంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల సంక్షేమానికి చేయూత..



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, అక్టోబర్ 3 : కాలనీల సంక్షేమానికి తనవంతు చేయూతనందిస్తానని ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిలుకానగర్ డివిజన్‌లోని సాయిరాంనగర్‌కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బండారి మాట్లాడుతూ.. కాలనీవాసుల సమస్యలను తెలుసుకుంటామని, వారికి తగిన పరిష్కార చర్యలు చేపట్టేవిధంగా చూస్తామన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు బండారికి మద్దతు తెలియజేశారు. నేతలు ప్రవీణ్, సత్యరాజ్, కాలనీ అధ్యక్షుడు వెంకటేశ్‌గుప్తా, కమలాకర్‌రావు, మల్లారెడ్డి, సీతారాములు, బుచ్చిరెడ్డి, బాల్‌రెడ్డి, నర్సింహాచారి, దయాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, హరీశ్ పాల్గొన్నారు.

## నేటి నుంచి బతుకమ్మ చీరల పంపిణీ

ఉప్పల్/కాప్రా, అక్టోబర్ 3 : రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత బతుకమ్మ చీరల పంపిణీని బుధవారం నుంచి చేపట్టనున్నారు. ఇందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బతుకమ్మ చీరలు పొందే మహిళలు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్‌లను తీసుకొని పంపిణీ కేంద్రాలకు రావాలని ఉప్పల్, కాప్రా డిప్యూటీ కమిషనర్లు శ్రీనివాసు, ముకుందరెడ్డి తెలిపారు. నేటి నుంచి ఈ కింది కేంద్రాల్లో బతుకమ్మ చీరలను పంపిణీ చేయనున్నారు.

- మహిళా భవన్, న్యూరాంనగర్, ఎస్సీ కమ్యూనిటీహాల్, బీరప్పగడ్డ జిమ్‌సెంటర్, అంగన్‌వాడీ బీరప్పగడ్డ, కల్యాణపురి కమ్యూనిటీహాల్, ఇందిరానగర్‌లో..
- గణేశ్‌నగర్ కమ్యూనిటీహాల్, జేఎస్ఎన్‌కాలనీ, రవీంద్రనగర్ కమ్యూనిటీహాల్, శ్రీనివాసపురం, జెడ్పీస్కూల్‌లో..
- కామాక్షిపురం కమ్యూనిటీహాల్, వార్డుఆఫీస్ రామంతాపూర్, ఎండోమెంట్‌కాలనీ, నెహ్రూనగర్ కమ్యూనిటీహాల్, నేతాజీనగర్, ఆర్టీసీకాలనీ, ఇందిరానగర్ కమ్యూనిటీహాల్, వివేక్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో..
- ముదిరాజ్ సంఘం, దేవేందర్‌నగర్, లక్ష్మీనారాయణకాలనీ, చాకలిబస్తీ కమ్యూనిటీహాల్, ఎంపీపీసీ కురమబస్తీ, సూర్యనగర్ కమ్యూనిటీహాల్, సాత్స్వ రూప్‌నగర్, విజయపురికాలనీ, గణేశ్‌నగర్‌ప్రాంతాల్లో చీరలు పంపిణీ చేయనున్నారు.
- కాప్రాసర్కిల్ పరిధిలోని 60రేషన్ షాపుల పరిధిలోని 18 సంవత్సరాలు పైబడిన అర్హులైన మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ జరుగుతుందని, ఈ నెల 14 వరకు పంపిణీ కొనసాగుతుందని వెల్లడించారు

## నెరవేరిన 'ఉప్పల్' ప్రజల చిరకాల వాంచ..

### వందపడకల హాస్పిటల్ మంజూరు చేస్తూ జీఓ జారీ..

### కాప్రా, నాచారం, మల్లాపూర్, మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ, రామంతాపూర్ ప్రాంతాల్లో సంబురాలు



కాప్రా తాసీల్దార్ కార్యాలయం చౌరస్తాలో బాణాసంచా కాలుస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కాప్రా/మల్లాపూర్, అక్టోబర్ 3: ఉప్పల్ నియోజకవర్గ ప్రజల చిరకాల కోరికైన వంద పడకల హాస్పిటల్‌ను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం జీఓ జారీ చేయడంతో ఉప్పల్, కాప్రా సర్కిళ్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో హర్షాతిరే కాలు వ్యక్తమవుతున్నాయి. ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఎన్నికలకు ముందే నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేస్తూ మంత్రి కేటీఆర్‌ను, వైద్య ఆరోగ్యశాఖమంత్రి హరీష్‌రావును ఒప్పించి 100 పడకల హాస్పిటల్‌ను మంజూరు చేయించడం పట్ల ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు. కాప్రా డివిజన్ పరిధిలోని ఓల్డ్‌కాప్రా తాసీల్దార్ కార్యాలయం చౌరస్తాలో బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. జై కేసీఆర్, జై కేటీఆర్, జై బీఎల్ఆర్ అంటూ నినాదాలు చేశారు. ఉప్పల్‌లో వంద పడకల హాస్పిటల్ ఏర్పాటుతో పేదవారికి మరిన్ని మెరుగైన వైద్య సదుపాయాలు ఏర్పడుతాయని, బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు తథ్యమని, భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బీఆర్ఎస్ మైనారిటీసెల్ అధ్యక్షుడు ఎంకే బద్రుద్దీన్, ఎన్.మహేశ్, నవీన్‌గౌడ్, కొండల్‌గౌడ్, కొప్పులకుమార్, భాస్కర్‌గౌడ్, సాయిరాం,శ్రీకాంత్, రవీందర్‌రావు, గిల్బర్ట్, వంశరాజ్ మల్లేశ్, మచ్చపాండు, గౌస్, శ్రీనివాస్, సోమ్‌నాథ్, ఎండీ అలీ, సరోజ, సుజాత తదితరులు పాల్గొన్నారు.



మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ ప్రధాన రహదారిలో బాణా సంచా కాలుస్తూ సంబురాలు జరుపుకుంటున్న కార్పొరేటర్ ప్రభుదాస్, తదితరులు

- నాచారం డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్‌కమిటీ మెంబర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో నాచారం హెచ్ఎంటీనగర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సాయిజెన్‌శేఖర్, ముత్యంరెడ్డి, అంజి కొరపాక, విఠల్ యాదవ్, భూపాల్‌రెడ్డి, నర్సింగరావు, బొడ్డు శివ, కట్ట బుచ్చన్నగౌడ్, మంగోల్ శివకుమార్, హరిప్రసాద్, శేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్, రమేశ్ గౌడ్, ప్రీతిరెడ్డి, షాహీన్ బేగం, భాగ్య, రాజేశ్‌గౌడ్, అశోక్, శ్రీధర్, రాజబాబు, శంకర్, మురళి, తదితరులు పాల్గొన్నారు.
- మల్లాపూర్ చౌరస్తాలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న 100 పడకల ఆసుపత్రి ఎట్టకేలకు మంజూరు కావడంతో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
- మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ ప్రధాన చౌరస్తాలో కార్పొరేటర్ జె. ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో బాణా సంచా కాలుస్తూ.. సంబురావు జరుపుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



వినాయకనగర్‌లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పార్లమెంట్ ఇచాన్‌ర్జి మర్రి రాజశేఖర్ రెడ్డి

## తెలంగాణలో ఆదర్శవంతమైన పరిపాలన

### బీఆర్ఎస్ మల్కాజిగిరి ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్‌మెట్, అక్టోబర్ 3 : బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదర్శవంతమైన పరిపాలన అందిస్తున్నదని పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం వినాయకనగర్ డివిజన్‌లో పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి బద్దం పరశురాంరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేపట్టని కార్యక్రమాలను ఇక్కడ సీఎం కేసీఆర్ చేపడుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. నిరుపేదలకు సంక్షేమ ఫలాలను అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మురుగేశ్, మారయ్య, జేఏసీ వెంకన్న, కృష్ణమూర్తి, శేఖర్ గౌడ్, సురేశ్, బాలకృష్ణ, బద్దం హేమంత్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## నాయకులకు, కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్



అల్వాల్ సర్కిల్ బీఆర్ఎస్ నాయకులతో మాట్లాతున్న ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, అక్టోబర్ 3: నాయకులకు, కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం అల్వాల్ సర్కిల్ బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీ క్యాడర్‌కు అన్ని వేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. మారుతున్న రాజకీయ పరిణామాలతో కూడా పార్టీ చెక్కుచెదరలేదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటే నాయకులు, కార్యకర్తలు ఉన్నారని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికి అందేలా కృషి చేస్తామని అన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి కృషి చేయాలని అన్నారు. మాజీ కౌన్సిలర్లు, హుడా మాజీ డైరెక్టర్ వంటి సీనియర్ నాయకులు పార్టీలోకి రావడం శుభపరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మల్కాజిగిరి సర్కిల్ అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, చింతల శ్రీనివాస్ రెడ్డి, అనిల్‌కిశోర్, రాముయాదవ్, ఉపేందర్ రెడ్డి, సైయ్యద్ మోసిన్, ప్రభాకర్, సంప త్, జామ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలి: కార్పొరేటర్

నేరేడ్‌మెట్, అక్టోబర్ 3 : తెలంగాణ ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలని వినాయకనగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. మల్కాజిగిరి సబ్ రిజిస్ట్రార్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అరవింద్‌కుమార్‌ను మంగళవారం ఆమె కలిసి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. మనికంఠ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం



మల్కాజిగిరి, అక్టోబర్ 3: ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం చంద్రపురంకాలనీలో అధికారులతో కలసి కార్పొరేటర్ పాదయాత్రచేసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలను ఏర్పాటు చేస్తామని అన్నారు. బాక్స్ డ్రైన్‌ల వల్ల వరదనీటితో పాటు మురుగు నీరు ప్రవహిస్తుందని అన్నారు. వరదముంపు నివారణ కోసం బాక్స్ డ్రైన్‌లను నిర్మిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ శ్రీనివాస్ రెడ్డి, ఏసీపీ సైయ్యద్, టీపీఎస్ రాజేందర్, ఈఈ రాజు, ఏఈ లక్ష్మి, ప్రేమ్, రాజు, మల్లేశ్, అరవింద్ పాల్గొన్నారు.